
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM





తలపడుతున్న బాలుర జట్టు

కోలాహలంగా..

- కొనసాగుతున్న రాష్ట్రస్థాయి అండర్-17 కబడ్డీ క్రీడలు
- ఈ పోటీలు చరిత్రలో నిలుస్తాయి : ఎమ్మెల్యే పాయం

పినపాక, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి 69వ అండర్-17 బాల బాలికల కబడ్డీ క్రీడలు రెండో రోజూ కోలాహలంగా కొనసాగాయి. ఆదివారం జరిగిన క్రీడల్లో పలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఈ క్రీడలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తిలకించారు. క్రీడాకారులకు అందిస్తున్న భోజనాలను పరిశీలించారు. క్రీడాకారులకు ఉచితంగా భోజనాలను అందిస్తున్న కంది చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ విశ్వభరత్‌రెడ్డి, కంది సుబ్బారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాక ఏజెన్సీ మండలంలోని ఏడూళ్ల బయ్యారం గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడల నిర్వహణ రాష్ట్ర చరిత్రలో నిలుస్తాయన్నారు. ఈ క్రీడల విజయవంతానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆ తర్వాత తానే స్వయంగా క్రీడాకారులకు భోజనం వడ్డించారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన క్యాంప్ ఫైర్ సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడాకారులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంఈవో నాగయ్య, కంది సుబ్బారెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బీ వీరన్న, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం తిరుపతిరెడ్డి, పూర్వ విద్యార్థులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




బంతిపూలు కోస్తున్న రైతు కుటుంబీకులు

కర్షకుల 'పూలబాట'

- బంతిపూల సాగు.. రైతులకు భలే భాగు
- పొలాల వద్ద నుంచే నేరుగా మార్కెటింగ్
- అన్నదాతల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్న వైనం
- నష్టాల నుంచి గట్టెక్కేందుకే..

వివరాలు : 6లో



'అధికారంలో ఎవరున్నది ముఖ్యం కాదమ్మా.. తెర వెనుక ఎవరు చక్రం తిప్పుతున్నారన్నదే లెక్క'.. అన్న చందంగా ఉమ్మడి జిల్లాలో పలువురు కాంట్రాక్టర్లు చెలరేగిపోతున్నారు. గతంలో 'గులాబీ' నీడన చేరిన వారు.. ఇప్పుడు 'హస్తం' అండతో రెచ్చిపోతున్నారు. ఇసుక అక్రమ వ్యాపారంతో పాటు గ్రావెల్, మైనింగ్ క్వారీలు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ వంటి కీలకమైన అభివృద్ధి పనుల్లో తమ హవా కొనసాగిస్తున్నారు. చివరకు ఏజెన్సీ ప్రాంతంలోనూ నాటి బీఆర్‌ఎస్ కాంట్రాక్టర్లే.. నేటి కాంగ్రెస్ పాలనలోనూ కీలక పాత్ర పోషిస్తుండడం గమనార్హం. అధికారంలో ఎవరున్నా.. తాము మాత్రం తగ్గేదేలే.. అంటూ అక్రమాల్లో దూసుకెళుతున్నారు.

అధికారంలో ఎవరున్నా..

తగ్గేదే లే

- అప్పుడు గులాబీ నీడ.. ఇప్పుడు హస్తం అండ!
- ఉమ్మడి జిల్లాలో చక్రం తిప్పుతున్న పలువురు కాంట్రాక్టర్లు
- గత బీఆర్‌ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్‌లోనూ వారిదే హవా
- ఇసుక, మైనింగ్, అభివృద్ధి పనుల్లో ఇష్టారాజ్యం

ఖమ్మం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాలో అప్పుడు గులాబీ నీడన చేరిన కాంట్రాక్టర్లు.. ఇప్పుడు హస్తం అండతో మళ్లీ చక్రం తిప్పుతున్నారు. ఇసుక అక్రమ వ్యాపారంతో పాటు గ్రావెల్, మైనింగ్ క్వారీలు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ వంటి కీలకమైన అభివృద్ధి పనుల్లో మళ్లీ వారిదే హవా నడుస్తోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతల వద్దకు వెళ్లడం, వారితో మచ్చిక చేసుకోవడం, ఆయా నియోజకవర్గాల్లో చక్రం తిప్పడం పరిపాటిగా మారింది. గతంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదేళ్లపాటు కొందరు కాంట్రాక్టర్లు ఉమ్మడి జిల్లాలో అన్నీ తామై నడిపించారు. భద్రాచలం నుంచి పాలేరు వరకు ఆ ప్రజాప్రతినిధుల చేతిలో ఉండి గులాబీ నీడలో పనులు తీసుకోవడం.. అప్పటి అధికార పార్టీకి అండగా ఉండడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల తరుణంలోనూ అప్పటి ప్రజాప్రతినిధుల గెలుపు కోసం బీఆర్‌ఎస్‌దే మళ్లీ అధికారం అన్న ఆలోచనతో ఇష్టానుసారంగా వ్యవహరించారు. అయితే వారి ఊహలకు భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం.. ప్రభుత్వం మారడం.. గత ప్రజాప్రతినిధులందరూ ఓటమి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఇక వీరి పని అయిపోయింది.. ఇకపై వీరికి అభివృద్ధి పనులు దక్కవు.. ఇసుక, మైనింగ్ మాఫియా ఉండదు.. అని ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఆశించారు. కేడర్ ఆశలకు భిన్నంగా మళ్లీ గత కాంట్రాక్టర్లే జిల్లాలో చక్రం తిప్పుతున్నారు. వాస్తవానికి గతంలో వారు చేపట్టిన అభివృద్ధి పనులు, ఇసుక మాఫియాపై విజిలెన్స్ కేసులతో పాటు బీఆర్‌ఎస్ పాలనతో సాగిన అవినీతి చిట్టా, అభివృద్ధి ముసుగులో జరిగిన అక్రమదందాలు, ఇసుక వ్యాపారంపైనా విచారణ జరుగుతుందని, వారిపై కేసులు ఉంటాయని ఆశించారు.

పినపాక నుంచి బూర్గంపాడు వరకు చర్లనుంచి దుమ్ముగూడెం వరకు చర్లకు చెందిన ఓ ఇసుక కాంట్రాక్టర్ అన్నీ తానై చక్రం తిప్పాడు. బీఆర్‌ఎస్‌లోని రాష్ట్రస్థాయి కీలక నేతలకు, మాజీ మంత్రులకు దగ్గరగా ఉంటూ పెద్దఎత్తున ఇసుకను హైదరాబాద్‌కు రవాణా చేశాడు. జీరో దందా నిర్వహించాడు. కొందరు లారీ యూనియన్ నాయకులు కూడా ఈ ఇసుక దందాలో భాగసామ్యం అయ్యారు. గిరిజన సొసైటీల పేరుతో క్వారీలు దక్కించుకుని జీరో వ్యాపారం నడిపించి కోట్లాదిరూపాయలు దారి మళ్లించారు. ఇదే రీతిలో ఆర్‌అండ్‌బీ, పీఆర్, ఇరిగేషన్ శాఖల అభివృద్ధి పనుల విషయంలో కూడా ఉమ్మడి జిల్లాలో అప్పటి మాజీ ప్రజాప్రతినిధులకు సన్నిహితంగా ఉన్న కాంట్రాక్టర్లు వారు కోరిన విధంగా నాయకుల సిఫార్సుతో పనులు దక్కించుకుని అభివృద్ధి పనులు కొనసాగించారు. గత అసెంబ్లీ ఎన్నికల తరుణంలో అప్పటి ప్రజాప్రతినిధులకు అన్నీతామై నియోజకవర్గాల్లో చక్రం తిప్పారు. డబ్బులు పంపిణీ, పార్టీ కేడర్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం, తమ సామాజిక సంఘాలతో సమావేశాలు నిర్వహించడం వంటి పాత్రను పోషించారు.

అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొన్నినెలల పాటు స్తబ్దుగా ఉన్న 'మాజీ' కాంట్రాక్టర్లు మళ్లీ దొడ్డిదారిలో తమకు అనుకూలమైన కాంగ్రెస్ నేతలతో ప్రజాప్రతినిధులకు చేరువై తమ వ్యాపారాలను మళ్లీ యథావిధిగా కొనసాగిస్తున్నారు. గతంలో గులాబీనీడలో ఇసుకదందా నడిపిన చర్ల ప్రాంతానికి చెందిన ఇసుక కాంట్రాక్టర్ ప్రస్తుత ప్రజాప్రతినిధులకు దగ్గరై మళ్లీ పెద్దస్థాయిలో ఇసుక లారీలను హైదరాబాద్‌కు పంపించి రవాణా కొనసాగిస్తున్నారు. గిరిజన సొసైటీలను తమ చేతుల్లో ఉంచుకుని కొందరు ప్రజాప్రతినిధులతో స్నేహబంధం పెట్టుకుని మళ్లీ తమ వ్యాపారాన్ని యథావిధిగా సాగిస్తున్నారు. గోదావరితోపాటు పలుచోట్ల ఇసుక రవాణాలో గత గులాబీ కాంట్రాక్టర్లే ఇప్పటి హస్తం అండతో వ్యాపారం చేస్తున్నారు. దీంతో పాటు ఏపీనుంచి కూడా కొందరు ఇసుక లారీలను తెప్పించి రవాణా సాగిస్తున్నారు. అలాగే జిల్లాలో మంజూరవుతున్న అభివృద్ధి పనుల విషయంలో కూడా బీఆర్‌ఎస్ సానుభూతి కాంట్రాక్టర్లే చక్రం తిప్పి పనులు సాగిస్తుండడంతో.. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ సానుభూతి కాంట్రాక్టర్లు అసంతృప్తికి గురవుతున్నారు. దీంతో పాటు బీఆర్‌ఎస్ పాలనలో నేతల వెంట ఉండి పైరవీలు సాగించిన కాంట్రాక్టర్లు, ఇతర నేతలు కూడా ఇప్పుడు అధికార (మిగతా 6వ పేజీలో)

భద్రాద్రిలో భక్తుల రద్దీ

- వైభవంగా శివ కల్యాణం
- భక్తులకు అన్నదానం
- సత్యదేవుని వ్రతాల్లో పాల్గొన్న భక్తులు



రామాలయంలో భక్తుల క్యూ

భద్రాచలం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయ సరసరాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామున నుంచే భక్తులు దర్శనానికి బారులు తీరారు. మూలవరులకు అర్జిత సేవగా పంచామృతాభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారికి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. కార్తీకమాసంలో ఆదివారాన్ని పురస్కరించుకుని చిత్రకూట మండపంలో సత్యదేవుని వ్రతాలు నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శివ కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా శివ కల్యాణం

భద్రాచలంలోని రామాలయం అనుబంధ ఆలయమైన శ్రీ అన్నపూర్ణదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి కల్యాణం అర్చకులు, వేద పండితులు ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంతో కల్యాణ ప్రక్రియ సంప్రదాయబద్ధంగా ముగిసింది. కల్యాణం అనంతరం ఊరేగింపు నిర్వహించారు. ఈ సమయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భద్రాద్రి దేవస్థానం ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీ రామకృష్ణరావు, వేదపండితులు లింగాల రామకృష్ణప్రసాద్, వి అంజనేయ వరప్రసాద్‌శర్మ, అర్చకులు ఐలూరి సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

తెగిన అనుబంధం



కార్మిక సంచారం లేని జేకే ఓసీ కార్యాలయం



బేస్ క్యాంప్‌లో నిలిచిన యంత్రాలు

బోసిపోయిన జేకే 5 ఓసీ

- స్తంభించిన యంత్రాల రణగొణ ధ్వనులు
- జ్ఞాపకాల భారంతో వెనుదిరిగిన కార్మికులు



ఇల్లెందు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి కాలరీస్ ఇల్లెందు ఏరియాలోని జేకే 5 ఓసీ మూత పడడంతో.. బొగ్గు గని పరిసర ప్రాంతాల్లో నిశబ్ధం ఆవరించింది. నిత్యం డంపర్లు, షావెళ్ల యంత్రాల రాకపోకల ధ్వనులతో రద్దీగా ఉండే ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తులు నిలిచిపోయినప్పటి నుంచి కార్మికులు తీవ్ర నిరాశ నిస్పృహలో కూరుకుపోయారు. కార్మికుల సందడి లేక ఓసీ ఏరియాలు బోసిపోయి కనిపిస్తున్నాయి. రెండు రోజుల వ్యవధిలోనే వందమందికి పైగా కార్మికులను వివిధ ఏరియాలకు, కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌కు బదిలీ చేసిన యాజమాన్యం మిగిలిన కార్మికులను కూడా సర్దుబాటు చేసేందుకు సమాలోచన చేస్తున్నట్లు తెలిసింది. పూసపల్లి ఓసీకి గ్రీన్ సిగ్నల్ లభిస్తే ఉపరితలంలో పనులు ప్రారంభించేందుకు కొందరు కార్మికులను స్థానికంగా కొనసాగించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. మొత్తమ్మీద జేకే 5 ఓసీతో అనుబంధం కలిగిన కార్మికులు మూసివేత నిర్ణయంతో.. తమ అనుభవాలను, జ్ఞాపకాలను తోటి కార్మికులతో పంచుకుంటూ భారంగా అక్కడి నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు.

ఎల్‌ఐసీని నిలబెట్టి

తీరుతాం

- కార్పొరేటీకరణ కుట్రలను సౌత్ జోన్ నుంచి తిప్పికొడతాం
- సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి పీజీ దిలీప్
- ఖమ్మంలో ముగిసిన ఆరో మహాసభలు
- ఎల్‌ఐసీ ఏవోఐ సౌత్ జోన్ నూతన కమిటీ ఎన్నిక
- అధ్యక్ష, కార్యదర్శులుగా జయరామ్, నర్సింహారావు

6

ఎఫ్‌ఆర్‌ఎస్‌పై

విద్యాశాఖ నజర్

హాజరు శాతం తక్కువగా ఉన్న హెచ్‌ఎంలకు కలెక్టర్ మందలింపు

ఏన్కూరు, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన డీఎస్ఈ, ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ మేరకు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకునేందుకు విద్యాశాఖ సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇటీవల హెచ్‌ఎంల సమావేశంలో హాజరు శాతం తక్కువగా ఉన్న పాఠశాలల హెచ్‌ఎంలను జిల్లా కలెక్టర్ మందలించినట్లు తెలిసింది. స్కూళ్లకు సక్రమంగా హాజరుకాని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎఫ్‌ఆర్‌ఎస్‌లో ఇన్‌టైమ్.. అవుట్ టైమ్ పైనా ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రాథమికోన్నత పాఠశాలల్లో, ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4-15గంటల వరకు ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు కచ్చితంగా హాజరు తీసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా సెలవు కోసం యాప్‌లో కచ్చితంగా అప్లయి చేసుకొని సంబంధిత హెచ్‌ఎంలతో అప్రూవ్ చేసుకున్న తర్వాతే అది సాధారణ సెలవుగా పరిగణించబడుతుంది. ట్రైనింగ్, ఇతరత్రా కార్యాలయ పనుల కోసం ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది వెళితే.. ఓడీ వెళ్లిన చోట నుండి పాఠశాల ముగింపు సమయం లోపే అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు ఉపాధ్యాయ సంఘాలు మాత్రం ఈ యాప్‌పై గుర్రుగా ఉన్నాయి.

ఏపీ టూ కాశీ..

ఆధ్యాత్మికత కోసం 1450 కిలోమీటర్ల సైకిల్‌యాత్ర



పర్ణశాలకు చేరుకున్న యాత్రికులు

దుమ్ముగూడెం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆ యువకులంతా శివభక్తులు. శైవ మాల ధరించి కాశీ పుణ్యక్షేత్రానికి సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రజల్లో ఆధ్యాత్మిక, ధార్మిక చింతనను పెంపొందించాలనే సదుద్దేశంతో పాటు శివదీక్ష పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు 1450కిలోమీటర్ల దూరాన్ని సైకిల్‌పై ప్రయాణించేందుకు కంకణం కట్టుకున్నారు. మార్గ మధ్యలో పుణ్యక్షేత్రాలను సందర్శించడంతో పాటు ప్రకృతిలో రమణీయతను ఆస్వాదిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, జి.మూలపాలెంకు చెందిన నలుగురు యువకులు. ఆదివారం పర్ణశాల రామాలయానికి చేరుకున్నారు. మత్స్యకారవృత్తిగా జీవిస్తున్న గురుస్వామి కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యస్వామి, రేకాడి వీరబాబు, పినపోతు రాజు, మేడ శ్రీనులు 4న తమ గ్రామం నుంచి సైకిల్‌పై బయల్దేరారు. సుమారు ఇరవై రోజుల పాటు సాగే ఈ యాత్ర తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిస్సాల మీదుగా ఉత్తరప్రదేశ్‌లోని కాశీ పుణ్యక్షేత్రానికి చేరుకుంటారు. మార్గమధ్యలో ఆలయాల వద్ద టెంట్ వేసుకొని బస చేస్తారు. ఒక్కో వ్యక్తికి సుమారు రూ.30 వేల వరకు వ్యయం అవుతుంది. వీరిలో ముగ్గురు యువకులు గతేడాది నవంబర్ నెలలో సైకిల్‌పై కాశీయాత్రను దిగ్విజయంగా పూర్తి చేశారు. నాడు ఛత్తీస్‌గఢ్, ఒడిస్సా మీదుగా ఉత్తరప్రదేశ్‌కు చేరుకోగా, ఈ ఏడాది తెలంగాణలోని భద్రాచలం, పర్ణశాల పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు రూటు మ్యాప్ మార్చారు. గతేడాది యాత్రలో రాష్ట్రం, భాషాబేధం లేకుండా అందరూ తమను ఆదరించారని, శివయ్య ఆజ్ఞతో ఈ ఏడాది సైతం అంతా సవ్యంగా జరుగుతుందనే భావిస్తున్నామన్నారు.

నేటినుంచి పామాయిల్

ఫ్యాక్టరీ మూసివేత

7

- అశ్వారావుపేట ఫ్యాక్టరీలో వార్షిక మరమ్మతులు

ఎల్ఐసీని నిలబెట్టి తీరుతాం

- కార్పొరేటీకరణ కుట్రలను సౌత్ జోన్ నుంచి తిప్పికొడతాం
- సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి పీజీ దిలీప్





జోనల్ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, కోశాధికారిగా ఎన్నికైన జయరామ్, నర్సింహారావు, మోహీద్దీన్

ఖమ్మం కార్పొరేషన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటీకరణకు కేంద్ర ప్రభుత్వం కుయుక్తులు చేస్తుందని, ఆర్థికంగా బలోపేతంగా ఉన్న ప్రభుత్వ బీమా సంస్థను ప్రైయివేట్‌కు అప్పగించే ప్రయత్నాలను తిప్పికొడతామని ఎల్ఐసీని నిలబెట్టుకుంటామని సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి పీజీ దిలీప్ పేర్కొన్నారు. ఖమ్మంలో జరుగుతున్న సౌత్ సెంట్రల్ జోన్ 6వ మహాసభలో ప్రతినిదుల సభలో పీజీ దిలీప్ ప్రసంగించారు. నిరుపేదలు, మధ్య తరగతి ప్రజల్లో పొదుపు చేయడంతో పాటుగా వారికి బీమా సౌకర్యం కల్పించింది ఎల్ఐసీ అన్నారు. ఎంతో పటిష్టమైన నిర్మాణం కలిగిన ఎల్ఐసీని ప్రైయివేట్ పరం చేసేందుకు ఐఆర్‌డీఏని అడ్డుపెట్టుకొని బీమా యాజమాన్యంపై వత్తిడి పెంచి ఏజెంట్లు వ్యవస్థను దెబ్బ తీసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఏజెంట్ల కమిషన్ తగ్గించేందుకు క్లాబ్యాక్ కమిషన్ విధానం తీసుకుని రావాలని కుయుక్తులు జరుగుతున్నాయని ఆరోపించారు. బీమా సుగం పోర్టల్ ప్రతిపాదన, పాలసీ పోర్టబిలిటీ, కమిషన్ విధానం మ్యూచువల్ ఫండ్ కంపెనీల మాదిరిగా ఉండాలని కొత్తగా ప్రతిపాదనలు జరుగుతున్నాయని వాటి వల్ల ఏజెంట్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెంట్లకు నష్టం కలిగితే ఎట్టి పరిస్థితిలో అంగీకరించబోమన్నారు. ఇటువంటి పరిస్థితిల్లో ఏజెంట్లు ఐక్యంగా ఉండి ఉద్యమాలకు ముందుకు రావాలన్నారు. పటిష్టమైన సంఘాలు నిర్మాణంతోనే ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించి నిలుపుదల చేసే అవకాశం ఉంటుందన్నారు.

ఎల్ఐసీ, ఏవోఐ సౌత్ సెంట్రల్ నూతన కమిటిని ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా బీ. జయరామ్, ప్రధాన కార్యదర్శిగా పీయల్ నర్సింహారావు, కోశాధికారిగా వలి మోహిద్దీన్, ఉపాధ్యాక్షులుగా టీ. కోటేశ్వరరావు, డీసీ శివమూర్తి, తాళ్లూరి శ్రీనివాసరావు, టీ. నాగత్నం, జీ. శ్రీనివాస్, కే రామనర్సయ్య, యం. నాగరాజు, ఆర్. శివ రుద్రమ్మ, లింగవాడియా, ఏఎల్ లోకేష్ షెట్టార్ నియామకం చేశారు. 141 మందితో నూతన కౌన్సిల్ ప్రకటించారు. 69 మందిని కమిటీలోకి, 27మంది ఆఫీస్ బేరర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కర్షకుల 'పూలబాట'

- బంతిపూల సాగు.. రైతులకు భలే భాగు
- పొలాల వద్ద నుంచే నేరుగా మార్కెటింగ్
- అన్నదాతల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్న వైనం



బోనకల్‌లో బంతి పూల సాగు

బోనకల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వాణిజ్య పంటల సాగుతో కాలం కలిసి రాక రైతులు నష్టాల పాలవుతున్నారు. ఓవైపు వరుస ప్రకృతి వైపరీత్యాలు.. మరోవైపు పెరిగిన పెట్టుబడులు, గిట్టుబాటు ధరల లేమితో సాగు భారంగా మారింది. తమకు తెలిసిన పని వ్యవసాయం మాత్రమే కావడంతో చేసిన అప్పులు తీర్చేందుకు మళ్లీ అదే వాణిజ్య పంటలను సాగు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు అన్నదాతలు. కొందరు మాత్రం ఉద్యానవన పంటల సాగుకు శ్రీకారం చుట్టి.. వాణిజ్య పంటల సాగుకు గుడ్ బై చెబుతున్నారు. బంతిపూల సాగు చేస్తూ.. లాభాలు గడిస్తున్నారు.

మండలంలోని బోనకల్, ముష్టికుంట్ల గ్రామాలకు చెందిన పలువురు రైతులు 20 ఎకరాల్లో బంతి పూలను సాగు చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడికి తక్కువ కాకుండా, చేసిన కష్టానికి తగ్గట్టుగా అదనంగా ఆదాయం వస్తుందన్న నమ్మకం పూలతోటల సాగులో లభిస్తుందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎకరం బంతి పూల సాగుకు దుక్కులు దున్నించిన తర్వాత నారుకు సంబందించి మొత్తం పదివేల మొక్కలు పడతాయి. ఒక్కో మొక్క రూ. 3 చొప్పున వేయడానికి 30 వేల ఖర్చు వస్తుంది. ఎరువులు వేసేందుకు రూ. 25 వేలు, పెస్టిసైడ్స్‌కు రూ. 30 వేలు, కూలీలకు రూ. 15 వేల ఖర్చులు కలిపి మొత్తం ఎకరానికి లక్ష రూపాయల వరకు అవుతుంది. మొత్తం 120 రోజుల వ్యవధిలో పూలసాగు పూర్తవుతుంది. భూమిలో మరో పంటను కూడా వేయొచ్చు. మొక్కలు వేసిన రెండు నెలల తరువాత నుంచి పూలు కోతకు వస్తాయి. 60 రోజుల పాటు పూల దిగుబడి వరుసగా వస్తూనే ఉంటుంది. తక్కువ మంది కూలీలతో ఎక్కువ పూలను కోసే అవకాశం ఉండటంతో కూలీల కొరతను అధిగమించే అవకాశం ఉంటుంది. ఎకరం పూలతోట నుంచి 70 క్వింటాళ్ల వరకు దిగుబడిని తీస్తున్నారు.

నష్టాలను అధిగమించొచ్చు

చింతల శ్రీను, రైతు బోనకల్



బంతి పూల సాగుతో నష్టాలను అధిగమించవచ్చు. వాణిజ్య పంటల సాగుతో కాలం కలిసి రాలేదు. తన మనసు మార్చుకొని ఈ ఏడాది ఒక ఎకరంలో బంతి సాగు చేశాను. ప్రస్తుతం పూలు కోతకు వస్తున్నాయి. పొలం వద్దకే వచ్చి పూలను కొనుగోళ్లు చేస్తున్నారు. కావాల్సిన వారు ఫోన్ల ద్వారా పూలను బుక్ చేసుకొని వారే తీసుకెళ్తున్నారు. ఇప్పటి వరకు తాను 15 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వాణిజ్య పంటలను సాగు చేసేవాడిని. ఇక నుంచి ఆ పంటల సాగుకు గుడ్ బై చెప్పడానికి సిద్ధమయ్యా. బంతి పూల సాగు ద్వారా నష్టాలు ఉండవు. ఆదాయం మాత్రం నమ్మకంగా ఉంటుందన్న భరోసా కలిగింది.

ఉద్యానవన పంటల సాగులోనే ముందుకెళ్తాన్నా..

• బొడ్డుపల్లి నాగచంద్రుడు, రైతు, ముష్టికుంట్ల



దశాబ్ద కాలం పైగా తాను ఉద్యానవన పంటలనే సాగు చేస్తున్నా. వరుసగా బంతిపూల సాగును మాత్రం మరవను. సీజన్‌ను బట్టి పూలకు మంచి ధర ఉంటుంది. నాలుగు నెలల వ్యవదిలో బంతి పూల సాగు పూర్తి కావడంతో పాటు లక్ష రూపాయల ఆధాయం తగ్గకుండా మిగులుతుంది. మార్కెటింగ్‌కు కష్టం లేకుండా పొలం వద్దకే వచ్చి పూలను తీసుకెళ్తుంటారు. కూలీల కొరతను అధిగమిస్తూ, రెండు నెలల కాలంలో దిగుబడి పూర్తయ్యే బంతి సాగు చాలా బాగుంటుంది.

నష్టాల నుంచి గట్టెక్కేందుకే పూలబాట

వాణిజ్య పంటలకు స్వస్తి పలికిన రైతులకు బంతిసాగు నష్టాల నుంచి గట్టెక్కించే పూలబాటగా మారింది. పండుగలు, శుభకార్యాలతో పాటు కార్తీక మాసంలో భక్తులు ఆచరిస్తున్న వ్రతాలు, ప్రత్యేక పూజలు, దీక్షాపరులు మాలలు ధరించడంతో ప్రతీ పూజకు పూలను ఉపయోగించాల్సిందే. మండపాల అలంకరణకు కూడా పూల అవసరం ఉండడంతో.. ప్రస్తుతం కేజీ పూల ధర రూ. 40 నుంచి 50 వరకు ఉంది. ఎకరం బంతి సాగుకు దిగుబడి అటు ఇటు అయినప్పటికీ.. అన్ని ఖర్చులు పోను నమ్మకంగా లక్ష రూపాయల ఆదాయం మిగులుతుంది. పొలం వద్దకే పూల కొనుగోలుకు అందరూ వస్తుండడతో.. అక్కడ నుంచే రైతులు నేరుగా మార్కెటింగ్ చేస్తున్నారు. నాలుగు నెలల సాగు వ్యవదిలో వరుసగా రెండు నెలల పూల కోత దిగుబడి ద్వారా తమకు మంచి ఆదాయం వస్తుందని రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

'ప్రభాత సుమాలు' గ్రంథం ఆవిష్కరణ

అశ్వారావుపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ కవి రచయిత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన "ప్రభాత సుమాలు" గ్రంథాన్ని సినీగేయరచయిత నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు ఆవిష్కరించారు. ఆదివారం ఖమ్మంలో వికాసవేదిక ఆధ్వర్యంలో జరిగిన సాహితీ వన భోజన కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి గాజుల భారతీ శ్రీనివాస్ అధ్యక్షతన పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాధనాల మాట్లాడుతూ సమాజాన్ని నిర్దేశం చేసేది సాహిత్యమేనని మంచి సాహిత్యం ఎన్నో తరాలు నిలచిపోతుందన్నారు. ప్రముఖ కవి నామవరం కాంతేశ్వరరావు పుస్తక సమీక్ష నిర్వహించారు. ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు అనేక అంశాలపై పరిశోధన వ్యాసాలు ఈ పుస్తకంలో రచియిత అందించారని వికాస వేదిక బాధ్యులు లెనిన్ శ్రీనివాస్, బుక్కా సత్యనారాయణ అన్నారు. లెనిన్ శ్రీనివాస్, కొంపెల్లి రామయ్య, తిరునగరి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, శైలజ, జయవాసు తదితరులున్నారు.



ప్రభాత సుమాలు గ్రంథాన్ని ఆవిష్కరించిన సినీగేయ రచయిత వెంకటస్వామి నాయుడు

సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్న పాలకులు

- టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి పద్మ



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి పద్మ

నేలకొండపల్లి,నవంబరు9(ఆంధ్రజ్యోతి):భారత కార్మికవర్గం దేశంలో సంపదను సృష్టిస్తుంటే, కార్మికులు పోగేసిన సంపదను పాలకులు కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ విమర్శించారు. నేలకొండపల్లిలోని శ్రీకర గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన టీయూసీఐ జిల్లా రాజకీయ తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం, వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రపంచ మార్కెట్‌ను దోపిడీ చేసేందులకు సామ్రాజ్యవాదులు, పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. లక్షల కోట్ల ధనాన్ని, బ్యాంకులను లూటీ చేస్తూ, కార్పోరేట్లను కాపాడుతూ సంపద సృష్టిస్తున్న కార్మికవర్గాన్ని అవమానిస్తూ, హేళన చేస్తూ, అప్పుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పన్నులతో ఏర్పడ్డ జాతి ఆదాయాన్ని ప్రజా ప్రతినిధులు తమ సౌకర్యాల కల్పన కోసం వాడుకుంటున్నారే తప్ప కార్మికుల కోసం, ప్రజల కోసం ఖర్చు చేయడం లేదన్నారు. ప్రపంచ కార్మిక ఉద్యమ చరిత్రలో హక్కుల కోసం, సౌకర్యాల కోసం, అసమాన త్యాగాలు చేసి, పోరాడి సాధించుకున్న చరిత్ర కార్మికవర్గానిదని గుర్తు చేశారు. కార్మికుల పోరాటాలతో అనేక హక్కులు, సౌకర్యాలు వచ్చాయని గుర్తు చేశారు. నిర్మాణ పని విధానం అనే క్లాసును టీయూసీఐ జిల్లా కార్యదర్శి రామయ్య బోధించారు. తరగతులకు అధ్యక్షవర్గంగా కె.వెంకన్న, పి.రాందాస్‌లు వ్యవహరించగా డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రారంభోపన్యాసం చేశారు. కార్యక్రమంలో సీవై. పుల్లయ్య, శ్రీనివాస్, ఆవుల అశోక్, పుల్లారావు, శరత్, పేరబోయిన వెంకన్న, పుల్లయ్య, ఉపేందర్, లక్ష్మీనారాయణ, డి.శ్రీను పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- పదవీ విరమణ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మం కార్పొరేషన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ పొందిన వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పిన్సనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలో సంఘం భవనంలో గోపిచంద్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ జీవిత కాలం ప్ర భుత్వ సేవలకు అందించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు చివరకు పదవీ విరమణ బెనిఫిట్స్ డబ్బులు తీసుకోకుండానే మరణిస్తున్నారని ఇటువంటి పరిస్థితి దేశంలో మరే రాష్ట్రంలో లేదని, 2024 నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇప్పటి వరకు ఇవ్వలేదని వెంటనే మంజూరు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు పదవీ విరమణ పొందిన తర్వాత వారి పిల్లల వివాహాల నుంచి ఇతర అవసరాలకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు చేసిన వారిలో 70శాతం మంది పదవీ విరమణ డబ్బులతోనే ఇళ్లు కొనుగోలుచేస్తారని పేర్కొన్నారు. మరికొంతమంది పదవీ విరమణ పొందిన వారు బెనిపిట్స్ తీసుకొకుండానే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని నవంబరు 11 నుంచి ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. సంఘం గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జున్‌రావు, జనార్ధనస్వామి, అంజయ్య, భాస్కర్, గణపతి, మాధవరావు, రాజేంద్రప్రసాద్, శ్రీధర్‌రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో దళారుల దందా

గ్రామాలలో యథేచ్ఛగా వ్యాపారుల దోపిడీ

రైతులకు దక్కని గిట్టుబాటు ధర

చోద్యం చూస్తున్న మార్కెటింగ్ శాఖ



గుండెపుడిలో వ్యాన్‌లో పత్తిని లోడ్ చేస్తున్న దృశ్యం

జూలూరుపాడు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం కష్టపడి పంటను పండించినప్పటికీ.. ఫలితం మాత్రం దక్కడం లేదు. దళారులు గ్రామాల్లోకి ప్రవేశించి రైతులను నిలువునా దోచేస్తున్నారు. తక్కువ ధరకు పంటను కొనుగోలు చేస్తుండడంతో.. అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. గ్రామాల్లో దళారులు ఇష్టానుసారంగా పత్తి కొనుగోళ్ల సాగిస్తున్నప్పటికీ.. మార్కెటింగ్ శాఖ వాటిని నిరోధించకుండా చోద్యం చూస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో పత్తి కొనుగోళ్ల చేస్తే చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ శాఖ అధికారులు, ప్రభుత్వం ప్రతి ఏటా పత్తి కొనుగోళ్ల ప్రారంభానికి ముందు ప్రకటనలు చేస్తున్నారే తప్పా. ఆచరణలో మాత్రం అవి అమలుకు నోచుకోవడం లేదు. దీంతో దళారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గ్రామాల్లో పత్తి కొనుగోళ్ల చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.

పత్తి కొనుగోళ్లలో దళారుల దందా..

గ్రామాలలో రైతులు చేతికందిన కొద్దిపాటి పంటను తీయించి విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా భావించిన పలువురు వ్యాపారులు, దళారులు తెల్ల బంగారం కొనుగోళ్లలో తమ దందాను ప్రదర్శిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లోకి వెళ్లి రైతులను బురిడీ కొట్టించి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తూ వారిని నిలువునా మోసగిస్తున్నారు. ఫలితంగా ఏం చేయాలో తెలియక అన్నదాతలు విలవిల్లాడుతున్నారు. తూకాలలో కూడా మోసాలకు పాల్పడుతూ దోచుకుంటున్నారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఏడాది జూలూరుపాడు మండలంలో పత్తి కొనుగోళ్లను చేపట్టకపోవడంతో దళారుల దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వ్యాపారులు, దళారులు తమకు ఇష్టమొచ్చిన ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి క్వింటాకు రూ.8110ల మద్దతు ధరను ప్రకటించింది. కాగా.. దళారులు మాత్రం గ్రామాలలోకి వచ్చి రైతుల వద్ద నుంచి క్వింటా పత్తిని రూ.4500ల నుంచి రూ.5వేలకు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో.. వారు లబోదిబోమంటున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర దక్కక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు.

చోద్యం చూస్తున్న మార్కెటింగ్ శాఖ

నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో దళారులు పత్తి కొనుగోళ్ల జరుపుతున్నప్పటికీ.. వాటిని నియంత్రించడంలో మార్కెటింగ్ శాఖ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు లైసెన్స్‌లు లేకుండానే గ్రామాలలో చిల్లర కొంటర్లను ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేస్తున్నప్పటికీ.. వాటిని నిరోధించకుండా మార్కెటింగ్ శాఖ చోద్యం చూస్తోందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మార్కెటింగ్‌శాఖ అధికారులు దళారుల దందాను నిలువరించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. జూలూరుపాడులో మార్కెట్‌ను ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని వారు జిల్లా ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పత్తి కొనుగోళ్లు చేస్తే చర్యలు

బజార్ ఏన్కూరు ఏఎంసీ కార్యదర్శి



మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో ఎవరైనా పత్తి కొనుగోళ్లు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. లైసెన్స్‌లు కలిగిన వ్యాపారులు మార్కెట్లలో మాత్రమే కొనుగోలు చేయాలి. నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తాం

'అధికారం'లో ఎవరున్నా.. తగ్గేదేలే..

(5వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల చెంతకు చేరి దశ, దిశ చూపతుండడంతో అధికార కాంగ్రెస్ కేడర్‌లోనూ కొన్నిచోట్ల అసంతృప్తులు కనిపిస్తున్నాయి అయితే అధికారం ఇంకా మూడేళ్ల ఉన్నందు వల్ల బహిర్గతంగా నోరువిప్పకపోయినా.. అంతర్గతంగా బీఆర్ఎస్‌లో ఉండి కాంగ్రెస్‌లో చక్రం తిప్పుతున్న వైనంపై జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఏజెన్సీ ప్రాంతంలో అప్పటి బీఆర్ఎస్ కాంట్రాక్టర్లే ఇప్పుడు అభివృద్ధి పనుల నిర్వహణతో పాటు అధికార కాంగ్రెస్ రాజకీయాల్లోనూ జోక్యం చేసుకుని చక్రం తిప్పుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే నేతలపైనా వ్యతిరేకత పెరిగే అవకాశం నెలకొంది. దీనికితోడు కాంగ్రెస్‌లోని అంతర్గత విబేధాలను బీఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లు తమకు అనుకూలంగా మలుచుకుని పనులు దక్కించుకుంటున్నారు.

19న సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా

మణుగూరు టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19న మణుగూరులోని భద్రాద్రి స్టేడియంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు కంపెనీలు నిర్వహించే జాబ్‌మేళా పోస్టర్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఏరియా జీఎం దుర్గం రామచందర్ డీజీఎం పర్సనల్ రమేష్‌లు ఆదివారం ఆవిష్కరించారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ పోస్టు గ్రాడ్యూయేట్ చదివిన విద్యార్థిని విద్యార్థులు, ట్రాన్స్‌జెండర్స్, చెవిటి మూగ దివ్యాంగులకు కూడా అవకాశాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏరియా జీఎంతో పాటు పలు శాఖల అధికారులు కార్మిక సంఘ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పామేడు అడవుల్లో బెయిలీ వంతెనలు

వాగులపై కడుతున్న కేంద్ర బలగాలు

చర్ల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో భాగంగా కేంద్ర బలగాలు వాగులపై బెయిలీ వంతెనలను నిర్మిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల సరిహద్దులోని ఛత్తీస్‌గఢ్‌లో గల పామేడు అడవుల్లో ఈ వంతెనలు కనిపిస్తున్నాయి. ఈ వంతెనలను భారత సైన్యం ఎక్కువగా నిర్మిస్తుంది. తక్కువ సమయంలోనే ఈ వంతెనలను పూర్తి చేయొచ్చు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్ అడవుల్లో ఆపరేషన్ కగార్ జరుగుతోంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుండడంతో.. కేంద్ర బలగాలు బెయిలీ వంతెనలపై దృష్టి సారించాయి. ఇందులో భాగంగానే ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పామేడు అడవుల్లోని జీడిపల్లి, కొరుగట్టు, కొండపల్లి అడవుల్లో ఇప్పటికే భారీ వంతెనలను కట్టారు. స్థానిక ఆదివాసీలు ప్రతీరోజు ఈ వంతెనలపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాగా.. వంతెనలు కట్టడం సంతోషంగా ఉందని చెబుతున్నారు.

ఐఈడీ పేలి జవాన్‌కు గాయాలు

చర్ల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా అడవుల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలడంతో.. ఓ జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. సుమాకు జిల్లాలోని మల్లారం గ్రామ అడవుల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఇదే క్రమంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీపై జవాన్ కాలువేశాడు. దీంతో బాంబు పేలడంతో గాయపడ్డాడు.

ఈస్థటిక్స్ పురస్కారాల సభ

ప్రముఖ కవుల చేతుల మీదుగా పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్య రంగంలో నూతన వరడితో కవులను ప్రోత్సహించేందుకు ప్రతీఏటా ఖమ్మం ఈస్థటిక్స్ వారు నిర్వహించే పురస్కారాల సభ ఆదివారం సాయంత్రం నగరంలోని జడ్పీహాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆద్యంతం ఎంతో ఆలోచనాత్మకంగా జరిగిన సభకు ప్రముఖ సాహితీవేత్త పి. రవిమారుత్ అధ్యక్షత వహించగా, గౌరవ అతిథులుగా డాక్టర్ ఎల్.ఎస్.ఆర్.ప్రసాద్, ప్రతిమ, వేంపల్లె షరీఫ్, వెల్దండి శ్రీధర్ హాజరై మాట్లాడారు. తెలుగు సాహిత్యంలో కవిత్వానికి, కథలకు విశిష్ట స్థానముందని, దానిని కొనసాగించేందుకు, కవులను ప్రోత్సహించేందుకు ఖమ్మం ఈస్థటిక్స్ వారు పొందిన పురస్కారాలు ఎంతో అభినందనీయమన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమం నిరంతరం కొనసాగాలని కోరారు. ఈ సందర్భంగా రవిమారుత్ మాట్లాడుతూ. సాహిత్య పోటీలకు కథలు, కవిత్వ సంపుటాలను ఆహ్వానించగానే స్పందించిన తెలుగు కవులకు కృతజ్ఞతలు తెలిపారు. 90కి పైగా కవితా సంపుటాలు, 140కి పైగా కథలు రాగా, కమిటీ అభ్యర్థన మేరకు కవితకు ముగ్గురు, కథలకు ముగ్గురు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కవిత్వం పలమనేరు బాలాజీ కవిత సంపుటి 'లోపలేదో కదులుతున్నట్టు' రూ.40వేల బహుమతిని గెలుచుకుందని అన్నారు. మరో ఇద్దరికి ప్రత్యేక ప్రశంసలు అందజేయడానికి కమిటీ నిర్ణయించిందని, రేణుక అయోల కవిత సంపుటి 'రవిక', పాయల మురళీకృష్ణ కవితా సంపుటి 'గచ్చెం సెట్కు అటూ ఇటూ' ప్రత్యేక ప్రశంసలకు ఎంపికైనట్లు తెలిపారు.

కథల ఉత్తమ కథగా వీ.ఆర్.రాసాని 'తేనెకల్లు' రూ.25 వేల బహుమతిని గెలుచుకుందని. ద్వితీయ ఉత్తమ కథగా ఆలూరి అరుణ్‌కుమార్ 'అంజమ్మ' రూ.15 వేల బహుమతి, తృతీయ ఉత్తమ కథగా యాములపల్లి నర్సిరెడ్డి 'కావలి' రూ.పది వేల బహుమతి గెలుచుకున్నాయి. బహుమతులు గెలుచుకున్న కథలతో సహా పోటీలో ఎన్నుకున్న కథలలో పన్నెండు కథలను ఒక సంపుటిగా ప్రచురించాలని ఖమ్మం ఈస్థటిక్స్ కమిటీ నిర్ణయించిందని వారు వివరించారు. ఎం.సుగుణాకరరావు 'అప్పో దీపోభవ', సుంకోజు దేవేంద్రాచారి 'శివుడాజ్ఞ', ఎం.ప్రగతి 'ఉంకువ', సంజయ్‌ఖాన్ 'మూడోకన్ను', పి.వి.వి.సత్యనారాయణ 'భాగ్యమతి', జీ.వి.శ్రీనివాస్ 'నేలరాలిన పువ్వు', బి.కళాగోపాల్ 'ఇష అనంతం', గుమ్మడి రవీంద్రనాథ్ 'అనగనగా ఒక హంస', ఆర్వీ రమణ శాస్త్రి 'అనూయ' కథలను సంకలనంలో ప్రచురించి పుస్తకావిష్కరణ గావించారు. కవిత్వం, కథల విజేతలకు సన్మానంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపికలను ప్రధానం చేసారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఆరుగురికి, గౌరవ అతిధులుగా విచ్చేసిన డాక్టర్ ఎల్.ఎస్.ఆర్.ప్రసాద్, ప్రతిమ, వేంపల్లె షరీఫ్, వెల్దండి శ్రీధర్‌లకు ఖమ్మం ఈస్థటిక్స్ కమిటీ సభ్యులు రవిమారుత్, ప్రసేన్, సీతారాం, వంశీకృష్ణ, మువ్వ శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఫణిమాధవి కన్నోజు కృతజ్ఞతలు తెలిపారు.

అమరుల ఆశయసాధనకు పునరంకితమవుదాం..

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



నివాళులర్పిస్తున్న కూనంనేని

సుజాతనగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల అభ్యున్నతి కోసం, పార్టీ విస్తరణకు నిరంతరం కృషి చేసిన అమరుల ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పునరంకితం అవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు, సీపీఐ, ఏఐకేఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు భాగం కేశవరావు సంతాపసభ మండలంలోని కొత్తఅంజనాపురం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సంతాపసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని, సాబీర్ పాషా భాగం కేశవరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుడిగా ప్రతి పోరాటంలో అగ్రభాగాన నిలిచాడని, ఆయన ఆశయాలు సాధించేందుకు నేటితరం నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేందర్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు ,మండల కార్యదర్శి కొమారి హనుమంతరావు, సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు, జూలూరుపాడు మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భాగం కృష్ణ, నాగయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పల్లె దవాఖాన

ఏడేళ్లకే కాలం చెల్లిన భవనం
నిత్యం ఆస్పత్రి లోపల సంచరిస్తున్న పాములు
ఇక్కడ సేవలు అందించలేమంటున్న సిబ్బంది

జూలూరుపాడు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పెచ్చులూడుతున్న స్లాబ్, కుంగిన రాళ్లు, పనికిరాని మరుగుదొడ్లు, తాగునీటికి కటకట, పక్కనే నర్సరీ, పల్లెప్రకృతి వనం, పాముల సంచారం మొత్తంగా ఏడేళ్లకే కాలం తీరిన పల్లె దవాఖాన. పల్లె ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశ్యంతో జూలూరుపాడు మండలంలోని అన్నారుపాడు గ్రామంలో రూ.18 లక్షలతో 2018 సంవత్సరంలో పల్లె దవాఖాన పేరుతో ఆరోగ్య ఉపకేంద్రానికి భవనాన్ని నిర్మించారు. నాసిరకంగా దీన్ని నిర్మించడంతో కొద్ది కాలానికే కాలం చెల్లిన భవనంలా మారింది. ఏడేండ్లకే పైకప్పు పెచ్చులూడుతూ సిబ్బందిని భయకంపితుల్ని చేస్తున్నాయి. భవనంలో వేసిన ఫ్లోరింగ్‌కు వాడిన రాళ్లు కుంగిపోతున్నాయి. మరుగుదొడ్లు శిథిలమై నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. తాగునీటి సౌకర్యం లేనేలేదు. పక్కనే నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఉండడంతో పాములు, విష పురుగుల బెడద అధికంగా ఉంది.


పల్లె దవాఖాన భవనంలో స్లాబ్ పెచ్చులూడుతున్న దృశ్యం

దీంతో ఈ దవాఖానలో పనిచేసే సిబ్బంది బెంబేలెత్తుతూ ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇక్కడ పరిస్థితులను వివరించి తాము విధులు నిర్వహించలేమని అధికారులకు సైతం విన్నవించారు. కాగా అధికారుల నుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సిబ్బంది సేవలను అందిస్తుండడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


భవనంలో వేసిన ఫ్లోరింగ్ రాళ్లు లోపలికి కుంగిన వాటిని చూపుతున్న ఏఎన్ఎం


అన్నారుపాడులో నిర్మించిన పల్లె దవాఖాన భవనం

సింగరేణిలో ఇద్దరు ఏజీఎంలకు జనరల్ మేనేజర్లుగా ఉద్యోగోన్నతులు

కొత్తగూడెం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో ఇద్దరికి అడిషనల్ జనరల్ మేనేజర్లుగా పదోన్నతులు కల్పిస్తూ సింగరేణి యాజమాన్యం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీగా పనిచేస్తున్న వెంకటాచారికి జనరల్ మేనేజర్‌గా పదోన్నతులు కల్పిస్తూ డైరెక్టర్(పా)కు రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. కార్పొరేట్ ఆర్ అండ్ డీ విభాగంలో అడిషనల్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న సీహెచ్ వెంకటరమణకు జనరల్ మేనేజర్ పదవి కల్పించారు. ఇద్దరినీ డైరెక్టర్ (పా)కు రిపోర్ట్ చేయాల్సిందిగా యాజమాన్యం కోరింది.


జీఎంగా పదోన్నతి పొందిన వెంకటాచారి

చిత్రలేఖనంలో నవభారత్ విద్యార్థిని ప్రతిభ


నిర్వాహకుల నుంచి బహుమతి అందుకుంటున్న ప్రవస్తి

పాల్వంచ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పాల్వంచ నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విశేష ప్రతిభ కనబరచింది. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో తన సత్తాచాటి చిత్రలేఖనంలో గుర్తింపు తెచ్చుకుంది. 7న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా నంబూరులో జరిగిన అంతర్జాతీయ బాలోత్సవ్‌లో నవభారత్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అడుసుమిల్లి ప్రవస్తి పాల్గొని చిత్రలేఖనం సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది. శనివారం జరిగిన కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతి అందుకుంది. విద్యార్థిని ఆదివారం పలువురు ప్రముఖులు, పాఠశాల యాజమాన్యం, అధ్యాపకబృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

మాజీ గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు

దుమ్ముగూడెం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పెదపాడు మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు మళ్లా మోహన్‌కుమార్, లక్ష్మీనగరం ప్రాథమిక పాఠశాల టీచర్ బొడ్డు నాగేశ్వరరావు హర్యానా మాజీ గవర్నర్ చేతుల మీదుగా ఆదివారం అవార్డులనందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్, శ్రీ ప్రగతి ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిర్వహించిన గురుదేవోభవ నేషనల్ అవార్డుల ప్రదానోత్సవం-2025 హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానభవన్‌లో జరిగింది. ఉపాధ్యాయ వృత్తితో పాటు, పలు సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో సేవలను గుర్తించి ప్రశంసాపత్రంతో పాటు షీల్డ్‌లను బహూకరించి సన్మానించారు. ఈ మేరకు మోహన్‌కుమార్ 2016లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. అలాగే 2025-26లో బెస్ట్ ప్రాక్టీసెస్ ద్వారా ఎస్సీఈఆర్టీకు ఎంపికయ్యారు. ఇటీవల న్యూఢిల్లీలో ఎస్సీఈఆర్టీ-2025 బెస్ట్ ప్రాక్టీసెస్‌లో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించారు.


అవార్డందుకున్న ఇద్దరు టీచర్లు

ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలిగించే వరకు విస్తృత పోరాటాలు

ఆదివాసీ 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ తదితరులు

ఖమ్మం చర్చికాంపౌండ్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): ఎస్టీ జాబితానుండి లంబాడీలను తొలిగించడమే లక్ష్యంగా విస్తృత ఉద్యమాలు నిర్వహించనున్నట్టు ఆదివాసీ 9తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బల్లేపల్లిలోని జేఏసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితానుండి తొలిగించేంత వరకు జేఏసీ జెండా, అజెండా ఒకటేనన్నారు. బిర్సాముండా 150వజయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 15న ఛలో అచ్చంపేట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఈనెల 23న మహబాద్ జిల్లా గుంజేడులో, 30న ఇల్లెందులో, డిసెంబరు 4న చిరుమళ్లలో సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతర సభలకుసంబధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్, కల్తీ వీరమల్లు, కొట్నాక విజయ్, సిద్ధబోయిన లక్ష్మినారాయణ,, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి పునర్జన్మ ఇవ్వండి

యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో రక్తదాన శిబిరం
ప్రారంభించిన భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు


కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేసి ఇతరులకు పునర్జన్మ ఇవ్వాలని.. ఇంటికో రక్తదాత తయారు కావాలని భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు తెలియజేశారు. ఆదివారం కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా ఎస్పీ రోహిత్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా రక్తం తీసుకున్న వారు మరో ముగ్గురికి రక్తదానం చేయమని చెప్పాలని సూచించారు. అనంతరం బ్లడ్ డోనర్స్ క్లబ్ జాతీయ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జేబీ బాలు మాట్లాడుతూ.... తమ తల్లిదండ్రులు రక్తం దొరకక పడ్డ ఇబ్బందులను మరొకరు పడవద్దని ఈ క్లబ్‌ను స్థాపించానని తెలిపారు. అదేవిధంగా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రక్తదాతలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంతో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, క్లబ్‌సభ్యులు దస్తగిరి, సతీష్, నరసింహకుమార్, సాయికృష్ణ, రహీముద్దీన్, వీరు రాజేష్, కమలాకర్, జబ్బు, జయరాం, మొక్కల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న సరళిని పరిశీలిస్తున్న భద్రాద్రి ఎస్పీ, తదితరులు

ఘనంగా న్యాయ సేవల దినోత్సవం

ఖమ్మం లీగల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): న్యాయ సేవాధికారసంస్థ కార్యాలయ హాల్లో న్యాయ సేవల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయసేవా సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి ఎం.కల్పన అధ్యక్షతన ఏర్పాటు చేసిన న్యాయ సేవల దినోత్సవం సభలో ముఖ్యఅతిథిగా కుటుంబ న్యాయస్థానం న్యాయాధికారి ఎం.అర్చన కుమారి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ యాక్ట్ 1987 ఈ చట్టం 1995 నవంబర్ 9న అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. మన దేశంలో శాసన కార్యనిర్వాక వ్యవస్థలతో సమానంగా న్యాయ వ్యవస్థ పనిచేస్తుందని, ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలను రూపుమాపి న్యాయం అందరికి దక్కేలా న్యాయసేవా సంస్థలు కృషిచేస్తున్నాయని, ప్రతీ ఒక్కరికి సమాన న్యాయం కల్పించేందుకు న్యాయ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజంలోని ప్రతీ ఒక్కరికి చట్టం, న్యాయం పట్ల అవగాహన కల్పించటానికి న్యాయసేవాసంస్థలు కృషి చేస్తున్నాయని, ప్రతి ఒక్కరికి సమాన సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో న్యాయసేవాసంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. సమాజంలోని ప్రతీ ఒక్క పౌరుడు పై ఉందని, భార్య, భర్తలు కలహించుకోవటం వల్ల చెడు ప్రభావం సమాజంపై కనిపిస్తుందని, ప్రతీ ఒక్కరూ తమ కర్తవ్యాన్ని ఎరిగి ప్రవర్తించాలన్నారు. న్యాయసేవాధికాసంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి ఎం. కల్పన మాట్లాడుతూ పారా లీగల్ వాలంటీర్ల పాత్ర లోకదాలత్‌లో కీలకమైనదని న్యాయసేవాసంస్థ ద్వారా అమలవుతున్న నల్సా ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్యక్రమాల గూర్చి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతీ పౌరునికి హక్కులు కల్పించిందని, వీటి సంరక్షణను న్యాయస్థానాలు కాపాడుతున్నాయన్నారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించబడుతున్నాయన్నారు. అదే విధంగా లోక్‌అదాలత్‌కి పూరిగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో అతిధులను న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యురాలు సంధ్యారాణి బార్ అసోసియేషన్ కార్యదర్శి దిలీప్‌కుమార్, ఇమ్మడి లక్ష్మినారాయణ, ముష్వా నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, నామవరపు శ్రీనివాస్‌శర్మ, దేవకి శ్రీనివాసరావు గుప్త, మారగాని శ్రీనివాస్, వీరేందర్, పాలవెల్లి వెంకటేశ్వర్లు, ఎస్.వి. దొండపాటి, పద్మావతి, పద్మ ప్రసూన, అనురాధ, లక్ష్మి, కళ్యాణి, న్యాయవాదులు, పారీలీగల్ వాలంటీర్లు, న్యాయసేవాసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయాధికారులు

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

బీఎంఎస్ జాతీయ నాయకుడు మాధవ్ నాయక్

కొత్తగూడెం టౌన్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని డీఎంఎస్ జాతీయ నాయకుడు మాధవ్ నాయక్ హెచ్చరించారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సింగరేణి కోల్‌మైన్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ వార్షికోత్సవ సభలు కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక కుటుంబ సభ్యులందరికీ సింగరేణి యాజమాన్యం ఉచిత వైద్య సేవలు అందించాలని కోరారు. బీఎంఎస్ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఖాళీ క్వార్టర్స్‌ను కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు బోనస్, పెన్షన్ , సిఎంపిఎఫ్ సదుపాయాలను కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పులి రాజారెడ్డి, రమాకాంత్, మహేష్, పవన్ కుమార్, శ్రీనివాస్, సారంగపాణి, నిర్మల, ఇనుపనూని నాగేశ్వరరావు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న మాధవ్ నాయక్

సింగరేణీయులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

కొత్తగూడెం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలను యాజమాన్యం అందిస్తుంది. ఆదివారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెంకు సంబంధించిన 168 మంది సింగరేణియులకు వైద్య సేవలు అందించారు. కార్డియాలజీకి సంబంధించి 55, గ్యాస్ట్రో ఎంట్రాలజీ 21, న్యూరాలజీ 70, యూరాలజీ 14, నెఫ్రాలజీ 8 మందికి వైద్య సేవలు అందించారు. సీఎండీ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రూ సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్‌కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. వైద్య శిబిర ఏర్పాట్లను అడిషనల్ సీఎంఓ ఉష పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డా. విశ్వమేది, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


కార్మిక కుటుంబ సభ్యులకు వైద్యులు వైద్య సేవలు అందజేస్తున్న దృశ్యం

నేటి నుంచి పామాయిల్ ఫ్యాక్టరీ మూసివేత

అశ్వారావుపేట ఫ్యాక్టరీలో వార్షిక మరమ్మతులు

అశ్వారావుపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 10వ తేదీ నుంచి అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని వార్షిక మరమ్మత్తుల నిమిత్తం క్రషింగ్‌ను నిలపివేస్తున్నట్టు ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం పామాయిల్ గెలల దిగుబడి తగ్గడంతో కర్మాగారానికి మరమ్మతులు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. మరలా కర్మాగారాన్ని తెరిచేవరకు ఈ ప్రాంతంలోని పామాయిల్ గెలలన్నింటినీ అప్పారావుపేట కర్మాగారానికి తీసుకురావాలని రైతులను కోరారు. ఒక టన్ను లోపు గెలలను మాత్రం అశ్వారావుపేట ఫ్యాక్టరీలో దిగుమతి చేసుకుంటారని, ఆపైన గెలలన్నింటినీ అప్పారావుపేట ఫ్యాక్టరీకి తీసుకురావాలని, ఇందుకు రైతులు సహకరించాలని ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ ఓ ప్రకటనలో కోరారు.

ఉమ్మడి జిల్లా సీనియర్ వాలీబాల్ జట్లు సిద్ధం


పురుషుల జిల్లా జట్టు

ఖమ్మం స్పోర్ట్స్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా సీనియర్ పురుషులు, మహిళల వాలీబాల్ జట్లను ఎంపిక చేశారు. ఎంపికలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి సుమారు 100మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి బి.గోవిందరెడ్డి తెలిపారు. పురుషుల జట్టులో నవీన్, దిలీప్, జగదీష్, ప్రవీణ్, అంజి, నితిన్, ఆది, గణేష్, శ్యామ్, శివ, వంశీ, గోపీనాథ్ మహిళల జట్టులో సారిక, శ్యామల, హస్సిని, అంబిక, మాధవి, ప్రసన్న, అనూష, నందిని, లావణ్య, హర్షియ, గౌతమి, నందమ్మలు ఎంపికైనట్లు తెలిపారు. వారు ఈనెల 13 నుంచి 16వరకు మేడ్చల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు. ఎంపికలను కోచ్ సుధాకర్, సువర్ణబాబు, భద్రయ్య, ఉస్మాన్ పవన్, మాధవ్, నాగరాజు సమీక్షించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన టాస్ రాష్ట్ర అబ్జర్వర్

బూర్గంపాడు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బూర్గంపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆదివారం టాస్ (తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ) రాష్ట్ర అబ్జర్వర్ జ్యోతి సందర్శించారు. అడ్మిషన్ వివరాలు, పరీక్ష ఫలితాలు, పుస్తకాలు పంపిణీ వంటి వివరాలను తెలుసుకొని అధ్యాపకుల రిజిస్టర్‌ను పరిశీలించారు. టాస్‌లో చదివి ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎంసెట్, నీట్, డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చునని తెలిపారు. రెగ్యులర్ ఇంటర్మీడియట్, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన వారికి టాస్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఎటువంటి తేడా లేదని రెండు సర్టిఫికెట్లు ఒకే విలువ ఉంటుందని అన్నారు. చదువు మధ్యలో మానేసిన వారికి మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని పేర్కొన్నారు. కళాశాలకు విచ్చేసిన టాస్ రాష్ట్ర అబ్జర్వర్‌ను విద్యార్థులు శాలువతో సత్కారించారు.


టాస్ రాష్ట్ర అబ్జర్వర్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

గుండాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అగ్ని ప్రమాదంలో ఓ పూరిల్లు దగ్ధమైంది. ఈ సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన నాగెల్లి వెంకన్న తండా సమీపంలో ఓ షెడ్డు నిర్మించుకొని నివాసం ఉంటూ అదే షెడ్డులో వడ్రంగి పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం ఇంటికి తాళంవేసి చర్చికి వెళ్లారు. సాయంత్రం 4 గంటల సమయంలో ఇంట్లో నుంచి మంటలు ఎగిసిపడుతుండటంతో స్థానికులు వెంటనే సమాచారం ఇచ్చారు. బాధితుడు ఇంటికి తిరిగి వచ్చేసరికి మంటలు చెలరేగాయి. స్థానికులు మంటలు ఆర్పివేశారు. అప్పటికే షెడ్డు పూర్తిగా కాలిపోయింది. మూడు కర్ర మిషన్లు, అమ్మకానికి సిద్ధంగా ఉన్న రూ.లక్షన్నర విలువచేసే మంచాలు. ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోయింది. రూ.50వేలు నగదు ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉంటుందని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.


అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వేంసూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదం లో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన వేంసూరు మండలం లింగపాలెం గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హనుమాన్ జంక్షన్‌లోని ఏపూరికి చెందిన బెజవాడ వెంకటేశ్వరరావు(60)మరో నలుగురితో కలిసి భద్రాచలం నుంచి కారులో ఏపూరికి వెళ్తుండగా మార్గ మధ్యలో లింగపాలెం గ్రామం వద్ద రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్ ట్రక్కును కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందగా, మరో నలుగుకి స్వల్పగాయాలయ్యాయి. వారిని సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. ఈ మేరకు వేంసూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ట్రక్కును ఢీకొట్టిన కారు

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య

పెనుబల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): యాక్సిడెంట్ కారణంగా పనిచేయలేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు తోడుకావడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన పెనుబల్లి మండలం రామచందర్‌రావు బంజర్‌లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జంపా వీరభద్రరావు(53)గత కొంతకాలంగా తాపీ పనిచేస్తూ చుట్టుపక్కల గ్రామాల్లో బిల్డింగ్ పనులు ఒప్పుకొని పనులు చేయిస్తున్నాడు. గత ఏడాది ప్రమాదానికి గురికావడంతో పనిచేయలేక ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ తరుణంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోలేక మనస్తాపానికి గురై శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బంధువులు గుర్తించి పెనుబల్లి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కుమారుడు నర్సింహస్వామి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ చెన్నారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


వీరభద్రరావు (ఫైల్)



విప్లవోద్యమ నేత రవన్న

తిరుమలాయపాలెం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): విప్లవోద్యమనేత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రాయల సుభాష్‌చంద్రబోస్(రవన్న) అని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గస భ్యుడు ఆవునూరి మధు తెలిపారు. ఆదివారం మండలంలోని బోస్ వర్ధంతి సందర్భంగా సభ జరిగింది. ఈకార్యక్రమంలో బోస్‌చిత్రంకు పూలమాలలువేసి నివాళులర్పించారు. గ్రామంలో మోటారుసైకిల్‌ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటలో చురుకైనపాత్ర పోషించారన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లాకార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, కోల లక్ష్మీనారాయణ, వెంకటరామిరెడ్డి, సుదర్శన్, మోహన్‌రావు, సుబాన్, ఉప్పలయ్య, శ్రీకాంత్, వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): నగరం లోని పాత క్రాంతి జూనియర్ కళాశాల 1992-94 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మువ్వా క్రాంతి,శ్రీనివాసరావు, లక్ష్మీకాంత్, మాచినేని నర్సింహరావు, పలువురు అధ్యాపకులు హాజరయ్యారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.

చుంచుపల్లి ఎంపీవోకు సన్మానం

ఖమ్మంసంక్షేమవిభాగం,నవంబరు9(ఆంధ్రజ్యోతి):కష్టపడి చదువు కోవటం ద్వారా నిరుపేదలైన ఉన్నత స్థాయిలోకి వస్తారని పరిశ సీతారత్నం చారటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్లయ్య పేర్కొన్నారు. చుంచుపల్లి ఎంపీవోగా ఎంపికై బాధ్యతలు స్వీకరించిన నూదనపు సంధ్యను ఆదివారం ఖమ్మంలో సన్మానించారు. మమత ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



బచ్చోడులో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షపార్టీల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని బచ్చోడులో ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తిమ్మిడి హనుమంతరావు, మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యంకోసం బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంగా ఏర్పాటుచేస్తే 25గ్రామపంచాయతీల వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జక్కుల యాదగిరి, వెన్నబోయిన శ్రీను,వెంకటరమణ, జి.వీరస్వామి,జి.రమేష్ పాల్గొన్నారు.

420హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి



సత్తుపల్లి, నవంబరు9(ఆంధ్రజ్యోతి): 6గ్యారంటీలు.. 420హామీలతో ప్రజలను మోసంచేసి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లోని బోరబండ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయని కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకుని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఒక రౌడీషీటర్‌ను గెలిపిస్తారా.. దేశంకోసం ధర్మం కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తారా అని ప్రజలే నిర్ణయించుకోవాలని పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల వీరంరాజు, నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా నరేష్

బోనకల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ మండల కన్వీనర్ రావినూతల గ్రా మానికి చెందిన గుగులోతు నరేష్, కో కన్వీనర్‌గా బోయినపల్లి వీరబాబులు ఎన్నికయ్యా రు. బోనకల్‌లో ఆదివారం జరిగిన ఆ సంఘ మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా నాయకుడు శీలం నర్సింహారావు మాట్లాడుతూ పాలక వర్గాలు కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని ఆరోపించారు. శ్రమకు తగిన వేతనం, ప్రభుత్వ కార్మికులకు ఉచిత బీమా, హెల్త్ కార్డులను అందజేయాలని కోరారు.

ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

బోనకల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎం కృషి ఫలితంగా నాటి యూపీఏ ప్రభుత్వ హయంలో జాతీయ ఉపాధి హామి పథకాన్ని సాదించామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం పోరు బాట పడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, సీతారాములు, భూషయ్య, ఉప్పర శ్రీను, వెంకటకృష్ణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

మధిర రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జనవరి 25నుంచి 28వతేదీ వ రకు మూడు రోజులపాటు జరుగనున్న ఐద్వా మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం మధిర నియోజకవర్గ కార్యదర్శి పయ్యావుల ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం మధిరలో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ప్ర చారం నిర్వహించారు. నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొనలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, కార్యదర్శి గౌడరాజు ధనలక్ష్మీ పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనసమారాధనలు





ఆర్యవైశ్య సంఘం వనసమారాధనలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నాయకులు, భోజనాలు చేస్తున్న దృశ్యం

ఖమ్మంచర్చికాంపౌండ్, నవంబరు9(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనసమారాధనలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలుతోటల్లో ఈ వేడుకలు జరిగాయి. ఖమ్మం నగర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర శివారులోని దత్తాత్రేయ ఆశ్రమంలో వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లాపాపాలతో ఆనదంగా గడిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారంరాజు రాధాకృష్ణ, మాటూర లక్ష్మీనారాయణ,ముడుంబా శ్రీకాంత్, వేదాంతం సత్యనారాయణాచార్యులు, భైవరభట్ల రామకృష్ణ, పర్వారామకృష్ణ, గంటేల శ్రీనివాసరావు, రావులపాటి శ్రీనివాసరావు, వల్లూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. లంబాడీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వనసమారాధన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరిచిపోతున్న లంబాడీల వేష, భాష, సంప్రదాయాలు పిల్లలకు అర్థమయ్యేలా కట్టుబాట్లను నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కన్వీనర్ పోరిక రాములునాయక్, కోకన్వీనర్ భూక్యా మంగ్యానాయక్, ట్రెజరర్ మంగిలాల్‌జాదవ్, మాజీఎమ్మెల్యేలు బానోతు చంద్రావతి, బానోతు హరిప్రియానాయక్, మాజీ మేయర్ పాపాలాల్, బానోతు వీరునాయక్, రాజకుమార్‌జాదవ్, బిక్షపతిరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చెరుకూరి వారి మామిడితోటలో వనసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా విశ్వకర్మ వనసమారాధన

విశ్వకర్మ అభివృద్ధి సేవాసంఘం(వేదాస్) ఆధ్వర్యంలో చెరుకూరి వారితోటలో జరిగిన కార్తీక వనసమారాధన ఉత్సాహంగా సాగింది. విశ్వబ్రాహ్మణ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు అత్యుత్సాహంతో పాల్గొన్నారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ.200 కోట్లు కేటాయించాలని పలువురు వక్తలు కోరారు. చెరుకూరి వారితోటలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు రామడుగు వీరభద్రాచారిని విద్యుత్‌శాఖ ఖమ్మం ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వేదాస్ అధ్యక్షుడు చెన్నోజు పుల్లయ్య తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేదాస్ జిల్లా కమిటీ పుల్లయ్య, జయంతి శ్రీనివాస్, కంది నాగాచారి, రాష్ట్ర కమిటీ తూము నాగాచారి, చిట్టోజు రమేష్, గంటల శాంబశివరావు, అనుముల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.









బ్రాహ్మణసంక్షేమసంఘం ఆధ్వర్యంలో, లంబాడీ ఉద్యోగుల ఆధ్వర్యంలో వనసమారాధన, విశ్వకర్మ అభివృద్ధి సేవాసంఘం ఆధ్వర్యంలో..

స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఖమ్మంకార్పొరేషన్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): నగరంలో నెలకొన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఆదివారం 17వ డివిజన్ శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో వై.విక్రమ్ మాట్లాడారు. రహదారులు మరమ్మతులు చేయటం లేదని, డ్రెయినేజీలు శుభ్రం చేయటం లేదన్నారు. ప్రజల తీవ్ర అనారోగ్యానికి గురైతున్నారని ఆరోపించారు. నాయకులు యర్రా రంజిత్, చౌదరి, బడేమియా పాల్గొన్నారు.

రెగ్యులర్ డీఈవోను నియమించండి



నవీన్ నికోలస్‌కు వినతిపత్రం అందిస్తున్న సైదులు

ఖమ్మంఖానాపురంహవేలి,నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాకు రెగ్యులర్ విద్యాశాఖ అధికారిని(డీఈవో) నియమించాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు దేవరకొండ సైదులు, యు.పోచయ్య విన్నవించారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ పాఠశాల విద్యా సంచాలకుడు నవీన్ నికోలస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను అత్యంత ప్రాదాన్యత కలిగిన అంశంగా అభివృద్ధి చేస్తుందని, అనేక అంశాలను పర్యవేక్షించేందుకు పూర్తిస్థాయి అధికారి అవసరం ఉందని కోరారు.

స్వచ్ఛందంగా రహదారిపై గుంతల పూడ్చివేత

ఖమ్మం నుంచి చిమ్మపూడి రహదారికి మరమ్మతులు



కోయచెలక అంబేద్కర్ సెంటర్‌లో

రఘునాథపాలెం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రధాన రహదారిపై గుంతలు ఉండటంతో తరుచూ ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో గ్రామానికి చెందిన ఓ రైతు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఖమ్మం నుంచి చిమ్మపూడి వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మతులు చేయించి స్థానికులతో శభాష్ అని పించుకున్నారు. రఘునాథపాలెం మండలంలో ఖమ్మం నుంచి చిమ్మపూడి వెళ్లే రహదారి కోయచెలక, రేగులచెలక గ్రామాల వద్ద ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో స్థానిక రైతు తోట వెంకటేశ్వర్లు స్పందించారు. ఆదివారం పదిమంది కూలీలను పెట్టి ప్రధాన రహదారిపై గుంతలను సిమెంట్ ఫ్లోరింగ్‌లు చేయించి పూడ్పించారు. దీంతో స్థానికంగా ఉన్న రెండు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.



బస్టాండ్ సెంటర్‌లో

వైద్యశిబిరం విజయవంతం

145 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

నేలకొండపల్లి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లిలోని రావెళ్లభవన్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. 145 మంది రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, బీపీ, మూత్రపిండాల వ్యాధులు, మూర్ఛవ్యాధులు, పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలందించారు. జయశ్రీ కంటి ఆసుపత్రి, ఖమ్మం వైద్యులు 39మంది రోగులకు పరీక్షలు జరిపారు. బీపీ, షుగర్,గ్యాస్ట్రిక్ వ్యాధులకు రూ.100లకే నెలకు సరిపడా మందులను అందచేశారు. వైద్యులు ఏటుకూరి రామారావు, డాక్టర్ రావెళ్ళ రంజిత్, గుడిపూడి రాజేష్, అడపా జయశ్రీ, వైద్య సేవలందించారు. వసుంధర ఒకేషనల్ కాలేజీ కన్వీనర్ ఈగా అనిల్‌కుమార్ తన కాలేజీ విద్యార్థులతో సేవలందించారు. గ్రామీణ వైద్యుల బృందం రోగులను పరీక్షించటంలో వైద్యులకు సహాయం చేశారు. మాటూరి సుబ్రమణ్యం శిబిరానికి వచ్చిన రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏటుకూరి రామారావు, కొప్పుల వెంకట్రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, పాలడుగు పూర్ణ చంద్రప్రసాద్, మంకెనపల్లి నర్సింహారావు, సామాల మల్లికార్జున్, వల్లం చెట్ల భాస్కరరావు, దండా సూర్యనారాయణ, దండా సైదారావు, కొత్తా శేఖర్, షేక్.జమాల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం

పెనుబల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): తాను పుట్టిన పెరిగిన గ్రామంలో గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేశామని శ్రీచైతన్య విద్యాసంస్థల జీఎం ఈమని దుర్గాప్రసాద్ తెలిపారు. మండలంలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన ఈమని వెంకట్రావ్, సంబవతిల కుమారుడు దుర్గాప్రసాద్ తాతయ్య, అమ్మమ్మ కనగాల వెంకట్రామయ్య, బాపమమ్మ, తల్లి సంబవతి జ్ఞాపకార్థం రూ.ఐదులక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం గ్రామపెద్దలు కనగాల చిన్నవెంకటేశ్వరరావు, ఈమని వెంకట్రావ్, మాజీ సర్పంచ్‌లు కనగాల సురేష్‌బాబు, కనగాల జయలక్ష్మీ ప్రారంభించారు. గ్రామంలో ఉచిత వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయటం పట్ల ఈమని దుర్గాప్రసాద్ కుటుంబానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కనగాల వెంకట్రావ్, ఈమని సతీష్, కనకగాల సాంబశివరావు పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర జ్యోతిర్లింగార్చన

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా ఆదివారం నగరంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి జన్మనక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు, పూజలు సాయంత్రం సహస్రనామార్చన, సహస్రజ్యోతిర్లింగార్చన నిర్వహించారు. ఆలయ ఈవో రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. .భక్తులు అధిక సంఖ్యలో హాజరై సహస్రజ్యోతిర్లింగార్చనలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.





సత్యనారాయణ స్వామి వ్రతం చేస్తున్న భక్తులు, దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

నేడు కార్తీక మూడో సోమవారం

కార్తీక మాసం మూడో సోమవారం కావటంతో జిల్లాలోని పలుశివాలయాలు భక్తులతో కిటికిటలాడనున్నాయి. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించనున్నారు. కార్తీక సోమవారం కావటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ముందుగానే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఆకట్టుకుంటున్న కళాసిల్క్స్ హస్తకళా ప్రదర్శన



ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి):నగరంలోని పాతబస్టాండ్ ఎదురుగా గల టీటీడీ కల్యాణ మండపంలో కళాసిల్క్స్ వారు ఏర్పాటు చేసిన హస్తకళా ప్రదర్శన, అమ్మకం వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.చక్కని బొమ్మలు, అద్భుతమైనచీరలు ధర్మవరం, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి చీరలు మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఒడిషా పెయింటింగ్స్, జైపూర్ స్టోన్ జ్యూయలరీ, హరియాణ బెడ్ కవర్స్ కలకత్త బ్యాగ్స్, ఫ్యాన్సీ చీరలు, చుడీదారులు, ఉప్పాడ క్రాఫ్ట్, హ్యాండ్‌లూమ్స్, వన్ గ్రామ్ గోల్డ్ అమ్మకానికి సరసమైన ధరలకు విక్రయిస్తున్నారు.14నగరాలకు చెందిన చేనేత ఉత్పత్తులతో 70స్టాల్స్‌పైగా ప్రదర్శనలో ఉన్నట్లు నిర్వాహకులు వినోద్ జైన్ తెలిపారు.

వ్యవసాయ కార్యాలయాన్ని ప్రారంభిస్తాం: ఏడీఏ

కారేపల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దాత ఇచ్చిన స్థలంలో వ్యవసాయశాఖ అధికారులు రూ.లక్షల వ్యయంతో నిర్మాణం చేసి వదిలివేసిన వేసిన భవనాన్ని పరిశీలించి వినియోగించుకుంటామని ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. ఆదివారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో వచ్చిన 'లక్షల వ్యయంతో కార్యాలయం ఏర్పాటు...ప్రారంభించకుండానే వదిలివేశారు' అనే వార్త కథనానికి ఏడీఏ స్పందించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్యాలయాన్ని సోమవారం పరిశీలిస్తామన్నారు.

నీలాద్రీశ్వరునికి లక్షబిళ్వార్చన



పెనుబల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్వామివారి నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సం దర్భంగా నీలాద్రీశ్వరస్వామికి లక్షబిళ్వార్చన, విభూతి అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం జ్యోతిర్లింగార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



విప్లవోద్యమ నేత రవన్న

తిరుమలాయపాలెం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): విప్లవోద్యమనేత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రాయల సుభాష్‌చంద్రబోస్(రవన్న) అని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఆవునూరి మధు తెలిపారు. ఆదివారం మండలంలోని బోస్ వర్ధంతి సందర్భంగా సభ జరిగింది. ఈకార్యక్రమంలో బోస్‌చిత్రంకు పూలమాలలువేసి నివాళులర్పించారు. గ్రామంలో మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటలో చురుకైనపాత్ర పోషించారన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లాకార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, కోల లక్ష్మీనారాయణ, వెంకటరామిరెడ్డి, సుదర్శన్, మోహన్‌రావు, సుబాన్, ఉప్పలయ్య, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన భోజనాలు

పెనుబల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామసమీపంలోని మామిడితోటలో కార్తీకమాసం సందర్భంగా కమ్మవారి వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మహిళలు జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కమ్మజనులంతా సామూహిక భోజనాలు చేశారు. ఆతర్వాత చిన్నారులు, యువత, పెద్దలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆతర్వాత మండల కమిటీని సన్మానించారు. కార్యక్రమంలో చింతనిప్పు సత్యనారాయణ, చీకటి రామారావు, బాగం నీరజ ప్రభాకర్, సూర్యదేవర రవికుమార్, మందడపు అశోక్‌కుమార్, తాళ్లూరి శేఖర్‌రావు, కొల్లి రాజయ్య, ముత్తం సత్యనారాయణ, బెల్లంకొండ శ్రీనివాసరావు, కారుమంచి ఆనంద్, వీవీ.రామారావు, లగడపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లి శివారులో నిర్వహించిన పద్మనాయక వెలమ సంఘం కార్తీక వనసమారాధనలో ఆధ్యాత్మికతతో పాటు బాంధవ్యాలు, ఐక్యతను చాటాయి. ఈ సందర్భంగా సత్తుపల్లితో పాటు పెనుబల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, చంద్రుగొండ మండలాలకు చెందిన వెలమ బంధువులంతా ఒకే వేదికపై చేరి వనసమారాధనను ఘనంగా జరుపుకున్నారు. వెలమ సంఘం విద్యానిధికి కోటగిరి శిరీష, తాండ్ర దిలీప్‌లు రూ.50వేల చొప్పున పద్మనాయక వెలమ సంక్షేమ సంఘానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించకగా చిన్నారులు, మహిళలు ఆటపాటలు నిర్వహించగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆసంఘ ఆలిండియా ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాసరావు, గోన శ్రీలత, బాధ్యులు కోట్ల వీణ, ఉదయశ్రీ, కోటగిరి శిరీష, పొన్నాల అనిత, దామెర రమేష్, రాజేష్, రామారావు, కోటగిరి ఆనందగజపతిరావు, రమణారావు, ప్రసాద్, అమరవరపు కృష్ణారావు, బోయినపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తల్లాడలో వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక నెరళ్ల సర్వయ్య ఉద్యానవనంలో ఆట,పాటలు,నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యేకపూజలు నిర్వహించారు.

వైరా: వైరాలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవరం సమీపంలోని ఓ మామిడితోటలో ఈ వనసమారాధన జరుపుకున్నారు. ఉసిరిచెట్టు, సత్యనారాయణస్వామి వ్రత పూజలు చేశారు. మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు వనమా విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్‌కుమార్, ఆర్యవైశ్యసంఘం నాయకులు డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, నూకల వాసు, కేవీ.సుజిత్, కె.శబరీనాథ్, వజినేపల్లి చక్రవర్తి, దారా కృష్ణారావు, వనమా కార్తీక్, కటకం శివ, కొల్లా రాంబాబు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సత్తుపల్లిరూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): యాదవ కులస్థులు అన్నిరంగాల్లో ఆర్థికంగా ఉన్నవారే అధికంగా ఉన్నారని, అంతా ఐకమత్యంతో ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. యాదవ కార్తీకమాస వనసమారాధన మహోత్సవం ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని వాణీగురుకులంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరిచెట్టు, గోపూజల అనంతరం సామూహిక వనభోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా వివిధ రంగాలలో ఉన్నతంగా ఎదిగినవారితో పాటు విద్యలో రాణిస్తున్న విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు మనమంతా ముందుండాలని తీర్మానించారు. అదేవిధంగా యాదవ సంఘ భవన నిర్మాణం కోసం ఐకమ్యతంతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు చక్కిలాల మోహనరావు, చక్కిలాల లక్ష్మణరావు, కే.లింగయ్య, రోశయ్య, దూదిపాల రాంబాబు, నరసింహారావు, జంగా సత్యనారాయణ, దొడ్డాకుల గోపాలరావు, డాక్టర్ పెద్దిరాజు, రామకృష్ణ, కృష్ణారావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



వైరాలో వాసవీమాతకు పూజలు చేస్తున్న భక్తులు



సత్తుపల్లిలో బోయినపల్లిని సన్మానిస్తున్న వెలమ సంఘ బాధ్యులు



తల్లాడ వనసమారాధనలో పాల్గొన్న ఆర్యవైశ్యులు



సత్తుపల్లిలో కూరాకుల నాగభూషణంను సన్మానిస్తున్న యాదవ సంఘ నాయకులు



పెనుబల్లిలో....



వైరాలో వాసవీమాతకు పూజలు చేస్తున్న భక్తులు

ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

▸ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

బోనకల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎం కృషి ఫలితంగా నాటి యూపీఏ ప్రభుత్వ హయంలో జాతీయ ఉపాధి హామి పథకాన్ని సాధించామని తెలిపారు. కూలీలకు పనిదినాలను తగ్గించడంతో పాటు జాబ్ కార్డులను రద్దు చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, సీతారాములు, భూషయ్య, ఉప్పర శ్రీను, వెంకటకృష్ణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ డీఈవోను నియమించండి

ఖమ్మంఖానాపురంహవేలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాకు రెగ్యులర్ విద్యాశాఖ అధికారిని(డీఈవో) నియమించాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు దేవరకొండ సైదులు, యు.పోచయ్య విన్నవించారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ పాఠశాల విద్యా సంచాలకుడు నవీన్ నికోలస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా అభివృద్ధి చేస్తుందని, అనేక అంశాలను పర్యవేక్షించేందుకు పూర్తిస్థాయి అధికారి అవసరం ఉందని కోరారు.

మృతురాలి కుటుంబానికి సంతాపం



సంతాపం తెలుపుతున్న వాసిరెడ్డి రామనాథం

బోనకల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు పాటిబండ్ల సుబ్బారావు మాతృమూర్తి జానకమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి పట్ల టీడీపీ పార్లమెంటరీ జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం సంతాపం తెలిపారు. గ్రామంలో ఆదివారం జరిగిన దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, నాయకులు వంగాల రామకోటి, అశోక్, వెంకటి, సురేష్, , పురుషోత్తమరావు, జగ్గయ్య, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం



ఉచిత వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న గ్రామస్థులు

పెనుబల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): తాను పుట్టిన పెరిగిన గ్రామంలో గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేశామని శ్రీచైతన్య విద్యాసంస్థల జీఎం ఈమని దుర్గాప్రసాద్ తెలిపారు. మండలంలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన ఈమని వెంకట్రావ్, సంబవతిల కుమారుడు దుర్గాప్రసాద్ తాతయ్య, అమ్మమ్మ కనగాల వెంకట్రామయ్య, బాపమమ్మ, తల్లి సంబవతి జ్ఞాపకార్థం రూ.ఐదులక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం గ్రామపెద్దలు కనగాల చిన్నవెంకటేశ్వరరావు, ఈమని వెంకట్రావ్, మాజీ సర్పంచ్‌లు కనగాల సురేష్‌బాబు, కనగాల జయలక్ష్మీ ప్రారంభించారు. గ్రామంలో ఉచిత వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయటం పట్ల ఈమని దుర్గాప్రసాద్ కుటుంబానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కనగాల వెంకట్రావ్, ఈమని సతీష్, కనకగాల సాంబశివరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కస్తాల రామతులశమ్మకు నివాళి



రామతులశమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రవికుమార్

వైరా, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండకొడిమ గ్రామంలో స్వాతంత్ర్యసమరయోధురాలు కస్తాల రామతులశమ్మ దశదినకర్మ ఆదివారం జరిగింది. జిల్లా సాంఘీక సంక్షేమశాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ కస్తాల వెంకటేశ్వరరావు మాతృమూర్తి రామతులశమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, నాయకులు నివాళులర్పించారు. కస్తా ల సోదరులను పరామర్శించి సానుభూతి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజాసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్, విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు ముత్తమాల ప్రసాద్, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య, గాజుల నర్సింహారావు, నాగ కోటేశ్వరరావు తదితరులు రామతులశమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా నరేష్

బోనకల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ మండల కన్వీనర్ రావినూతల గ్రామానికి చెందిన గుగులోతు నరేష్, కో కన్వీనర్‌గా బోయినపల్లి వీరబాబులు ఎన్నికయ్యారు. బోనకల్‌లో ఆదివారం జరిగిన ఆ సంఘ మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా నాయకుడు శీలం నర్సింహారావు మాట్లాడుతూ పాలకవర్గాలు కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నాయని ఆరోపించారు. శ్రమకు తగిన వేతనం, ప్రభుత్వ కార్మికులకు ఉచిత బీమా, హెల్త్ కార్డులను అందజేయాలని కోరారు.



మండల కన్వీనర్, కో కన్వీనర్లుగా ఎన్నికైన నరేష్, వీరబాబు

బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

తిరుమలాయపాలెం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షపార్టీల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని బచ్చోడులో ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తిమ్మిడి హనుమంతరావు, మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యంకోసం బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంగా ఏర్పాటుచేస్తే 25గ్రామపంచాయతీల వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. జక్కుల యాదగిరి, వెన్నబోయిన శ్రీను, వెంకటరమణ, వీరస్వామి, రమేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కల్లూరు, నవంబరు9 (ఆంధ్రజ్యోతి) పెండింగ్ వేతనాలు, కోడిగుడ్లు, స్నాక్స్ తదితర బకాయి బిల్లులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ కల్లూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో గల పలు గ్రామాల్లోని 60 ప్రభుత్వ పాఠశాలల్లో 152 ఏజెన్సీలు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నాయన్నారు. పేద విద్యార్థులకు భోజన వడ్డించి పెడుతుండగా గత ఏడాది డిసెంబరు నెల నుంచి నేటికి 10 నెలులు గడుస్తున్న ప్రభుత్వం వేతనాలు అందిచక పోవటం విచారకరమన్నారు. ఈ పరిస్థితుల్లో గత్యంతరం లేక కార్మికులు బకాయి వేతనాలు చేల్లించే వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు పడుతూ కార్మికులు విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను అందించాలని, కోడిగుడ్లు, అల్పాహారం బిల్లులను తక్షణమే అందించాలని తాము రోజు వారిగా ఇక పై నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని కార్మికులు తెలిపారు. బకాయి వేతనాల బిల్లుల కోసం సోమవారం నుంచి జిల్లా కలెక్టర్, కల్లూరు సబ్ కలెక్టర్, తహసిల్దార్, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికుల ఆర్థిక భారాన్ని పరిగణలోకి తీసుకోని సత్వరమే ప్రభుత్వం స్పందించి బకాయి బిల్లులు అందించాల్సిన అవసరం ఉందని కార్మికులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు పాగా సత్యవతి, కంభంపాటి వెంకటలక్ష్మి, కళావతి, అప్పమ్మ, తదితరులున్నారు.

వ్యవసాయ కార్యాలయాన్ని ప్రారంభిస్తాం: ఏడీఏ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కారేపల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దాత ఇచ్చిన స్థలంలో వ్యవసాయశాఖ అధికారులు రూ.లక్షల వ్యయంతో నిర్మాణం చేసి వదిలివేసిన వేసిన భవనాన్ని పరిశీలించి వినియోగించుకుంటామని ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. ఆదివారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో వచ్చిన 'లక్షల వ్యయంతో కార్యాలయం ఏర్పాటు...ప్రారభించకుండానే వదిలివేశారు' అనే వార్త కథనానికి ఏడీఏ స్పందించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్యాలయాన్ని సోమవారం పరిశీలించి అందులో ప్రారంభిస్తామని తెలిపారు.

నీలాద్రీశ్వరునికి లక్షబిళ్వార్చన



స్వామివారిని లక్షబిళ్వార్చనలతో అలంకరించిన దృశ్యం

పెనుబల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్వామివారి నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నీలాద్రీశ్వరస్వామికి లక్షబిళ్వార్చన, విభూతి అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం జ్యోతిర్లింగార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

ముదిగొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాణాపురం గ్రామానికి చెందిన అనూషకి పురిటినొప్పులు రావడంతో ఆటోలో ఆసుపత్రికి బయల్దేరారు. మార్గమధ్యలో నొప్పులు అధికంగా రావడంతో కుటుంబసభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. 108అంబులెన్స్‌లో అనూషను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా న్యూలక్ష్మీపురం వద్ద నొప్పులు అధికం కావడంతో 108సిబ్బంది అంబులెన్స్‌లోనే ఈఎన్‌టీ శ్రీవాణీ, పైలెట్ రామకృష్ణ అనూషకు పురుడుపోశారు. దీంతో అనూష ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో వారిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బందిని అనూష కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కన్నులపండువగా మహాపడిపూజ



పడిపూజలో పాల్గొన్న భక్తులు

తల్లాడ, నవంబరు9(ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలోని రామాలయంలో శనివారం అర్ధరాత్రి వరకు అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. కోసూరి సత్యనారాయణస్వామి 18వ సారి మాల వేసుకున్న సందర్భంగా అర్చకుడు మణికంఠ శర్మ, కర్నాటి ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

420హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

▸ మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి

సత్తుపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): 6గ్యారంటీలు.. 420హామీలతో ప్రజలను మోసంచేసి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లోని బోరబండ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయని కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకుని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల వీరంరాజు, నాయకులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పొంగులేటి, నంబూరి

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

మధిర రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం సిరిపురం గ్రామంలో కేవీఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ కోట రాంబాబు, డాక్టర్ యు.హర్షిత, డాక్టర్ అరుణకుమారిలు స్త్రీ ప్రసూతి శస్త్రచికిత్స, గర్భిణీ స్త్రీలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న 150మంది మహిళలకు వైద్యసేవలందించారు. అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ తీసి రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీదిరాల వెంకటేశ్వర్లు, వనమా పిచ్చయ్య, కంటసాని అప్పారావు, బలవంతపు రాజేష్, కారుమంచి శేఖర్ పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ అరుణకుమారి

పేద విద్యార్థుల చదువు కోసం శ్రమిస్తున్నాం

▸ బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యూకేషన్ ఫౌండర్, ఛైర్మన్ చాంద్‌పాషా

సత్తుపల్లిరూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు లేని పిల్లలతో పాటు పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగిపోకూడదనే ఉద్దేశ్యంతో తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చదువు కోసం శ్రమిస్తున్నామని బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యూకేషన్ ఫౌండర్, ఛైర్మన్ ఎస్‌కే.చాంద్‌పాషా అన్నారు. సంస్థ స్థాపించి 23ఏళ్లు పూర్తయిన సందర్భంగా సత్తుపల్లి మండలం గంగారం ఎస్‌డీవీఆర్ జడ్పీహెచ్ఎస్‌లో వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2002లో సేవా కార్యక్రమాలను మొదలుపెట్టిన తాము ఉపాధ్యాయుల సహకారం, సూచనలతో నేడు కొన్ని వేల మందికి నిత్యం కొత్తకొత్త కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. పాఠశాలలను దత్తత తీసుకోవడం, మెరిట్ అవార్డులు ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, దీంతో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో నక్కా రాజేశ్వరరావు, హెచ్ఎం జయరాజు, పీజీ హెచ్ఎం ఆర్‌శైలకుమారి, అల్‌మేవా ఎండీ.ఆదిల్‌షరీఫ్, టీఎస్, ఏపీ ప్రాజెక్టు అసిస్టెంట్ ఈడీలు పగిడిమర్ల మల్లేశ్, తాటి భాస్కరబాబు, అడ్వైజర్ శంకరయ్యగౌడ్, సత్తుపల్లి బాధ్యులు పఠాన్ రషీద్, లాల్‌మహ్మద్‌తో పాటు ఆంధ్రా,తెలుగు రాష్ట్రాల నుంచి 52ప్రాజెక్టుల డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌పాషా

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

▸ సంఘం మధిర నియోజకవర్గ కార్యదర్శి ప్రభావతి



ప్రచారం చేస్తున్న ఐద్వా నాయకురాళ్లు

మధిర రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జనవరి 25నుంచి 28వతేదీ వరకు మూడు రోజులపాటు జరుగనున్న ఐద్వా మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం మధిర నియోజకవర్గ కార్యదర్శి పయ్యావుల ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం మధిరలో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, కార్యదర్శి గౌడరాజు ధనలక్ష్మీ, నాయకురాళ్లు తేజావత్ శ్రీదేవి, మాలావత్ బాలి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.